The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

సం|| చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

103350

హైదారాబాదు, (దక్కన్.)
GOLCONDA PATRIKA
HYDERABAD, (DN.)

ఒకవారము తరువాత ప్రాతఃప్రతికకోరినవారికైన వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం|| కార్తీక శు|| ౧౪ శనివారము 12-11-32 | సంచిక ౫౨

అస్పృశ్యతానివారణము; హింసానిరోధము

గాంధిమహాత్ముని సందేశము

ఒక విలేఖరి నాకొక జాబు వ్రాసెను. దానిని చూడగా తెలియగలను. అతడు అస్పృశ్యతా నిర్మూలనమును గూర్చిన విధానమునంతను వాహోదించ జాలక పోయినను యీ ఉద్యమము నడవడికి అధికముగు సానుభూతి గలదు. అతడు హిందీలో నాకీ లేఖను వ్రాసెను. అస్పృశ్యతా నిర్మూలనము కొరకు పని చేయుచున్న వారిలో కొందరు కొన్ని ప్రాంతములలో వాక్స్వాతంత్ర్యములను వెల్లడించు చున్నట్లు తెలియు చున్నది. వారు అహింసా నియమమును సరిగా అనుసరించుటలేదు. పూర్వాచార పరాయణులను తిట్టుచున్నారనియును వారి కర్మములనుమీ, వారిలను విమర్శించుట సాహసించెదరు. వారిని నాల ఎగతాళి చేసి నగుబాట్లు పాలు చేయుచున్నారు. ఆయన నాకు తెలిసినది హరిజనుల నైతికాభివృద్ధికి ప్రచారకులు ఏవిధమైన సహాయము చేయుటలేదు. హరిజనులతో కలసి భుజించుటకు ధర్మకర్తలును యితరప్రజలును ప్రతికూలురుగా నున్నను లెక్క చేయక హరిజనులను ఇతరులను వెంటబెట్టుకొని ప్రవేశించి దేవాలయములలో ప్రవేశించబడుట యీ రెండే తమముఖ్య కర్తవ్యములని యీ ప్రచారకులు భావించు చున్నటుల కనబడుచున్నది. హరిజనులకు లేశమైన సంతోషమును కలిగించక ప్రజాల ... కేవలము పూర్వాచార పరాయణులకు ఆగ్రహమును కలుగజేయుటయె మా ప్రచారమని ... లోకాడంబరముగా అస్పృశ్యతా నిర్మూలన ... పరిణమించుట ... వ్రాయుచు ... తీవ్రముగా తెలుపును అనియతడు వ్రాసెను. పోయిన నెలలో యీ విషయమును గూర్చి నాకు నూరు లేఖలు వచ్చినవి. ప్రచారకులు అహింసా ధర్మమును సరిగా పాటించుటలేదని యితడొక్కడే వ్రాసెను. కాని యితనియందు నాకుగల గౌరవమునుబట్టి యితడు వ్రాసిన విషయములను నేనిపుడు వెల్లడిచేసితిని.

ప్రచారకులకు హెచ్చరిక

ఇతడు బుద్ధిపూర్వకముగాను నిష్కారణముగాను లేని పోని నిందలను మోపునట్టి అల్లరి చిల్లరి మనుష్యుడు కాడని నేనెరుగుదును. మతవిషయములలో నిర్బంధ మెంతమాత్రము నుండకూడదు. ఏమనుష్యుని పైనను, అతడు ఏజాతికిని, ఏమతమునకును, ఏవర్ణమునకును చెందినవాడైన సరే, ఏకారణముచే నైనసరే, ఏవిధముగాను ఎవరును దౌర్జన్యమును చూపకూడదని నేను పెక్కుసారులు నిష్కర్షగా తెలుపుచునే యున్నాను.

నేను నెలకు నిరాహారదీక్ష బూనవలసిన యావశ్యకత కలుగకుండ చేయవలెనని [illegible] పని చేయుచున్నారు. గనుక మీరుకూడ యిట్టి ఆక్షేపణీయములగు కనుబడుపద్ధతుల వెంట మాత్రమే పని చేయవలెను. [illegible] మార్గములను అవలంబించు నేటి వారును మరింత పరవ మనుటకు మాత్రమే వారు కోరవలయును. భగవత్ప్రేరణ వలననే అస్పృశ్యతా నిర్మూలనము కొఱకు నేను నిరాహారదీక్ష నుబూనినను గట్టినమ్మకముతో నున్నాను. అట్టిపరమ పవిత్ర మగు అస్పృశ్యతా నిర్మూలనోద్యమము యీరీతిగా సఫల మగుచున్న వేళ, నా సేవకు మంచి ఫలము భోజనమగును. నేను తీవ్రముగ నగుచుండ, ఇట్టి [illegible] హిందూమతమునకును [illegible] కలుగును. ఇది ప్రపంచమందలి [illegible] లోకులలోను గూడ ఘనమైన మైనను కొట్టపోయినది. మన దేశమందు ప్రారంభించబడిన [illegible] అస్పృశ్యతలోను యిదియైనది [illegible] వారి వలన [illegible] హిందూమతము అభివృద్ధికొరకే యీ [illegible] ప్రారంభింపబడెను. [illegible] ప్రచారకులు [illegible] సంపూర్ణముగ్ చేయుటకును స్వార్థత్యాగముతోను క్రోధమును పూర్తిగా [illegible] నిర్మూలనము [illegible] శాంతముగా [illegible] ఆస్పృశ్యత [illegible] లక్షలమంది [illegible] స్త్రీలను బాలురను బాలికలను [illegible] ఇది కేవలము పరమపవిత్రమగు [illegible] ఈ ఉద్యమము నుండి విరమించుకొనవలెనని నేను [illegible] కోరుచున్నాను. [illegible] మాత్రమే [illegible] అస్పృశ్యతా నిర్మూలనముకొరకు రాజకీయములలో చాల గొప్పమార్పులు కలుగవచ్చును [illegible] అస్పృశ్యతా నిర్మూలనోద్యమము మాత్రము రాజకీయోద్యమము కాదు. ఇది హిందూమతమును శుద్ధిచేయుటకు ఏర్పడిన పవిత్రమగు మతోద్యమము [illegible] తెలుగవలెను. [illegible] సోదరీసోదరులు దేశమునందు [illegible] లోను [illegible] దరును యీ ఉద్యమమును గూర్చి దీక్షగా పనిచేయుచున్నారు. ఓర్పును విశ్వాసమును శాంతమును లేనివారు [illegible] ఫలితమును [illegible] ప్రశంసనీయములగు ఉద్దేశములను [illegible] బాగుగా యోచింప కుండ [illegible] పనులను చేసినచో చాల హానికలుగును. కొన వారట్లు [illegible] యుండవలెను. [illegible] కోరుచున్నాను" అని మహాత్ముడు వ్రాసెను.

షణ్ముఖంచెట్టిగారి ఉపాయము

భారతవాణిజ్య మహామండలినుండి రాజీనామా

భారత వాణిజ్య పారిశ్రామిక మహామండలి కార్యవర్గమున స్థానమునకు ఆర్. కె. షణ్ముఖంచెట్టిగారు రాజీనామా నొసగిరి. అందునకు కారణము భారతశాసనసభలో [illegible] అవిశ్వాసంఘటనము గా [illegible] వారితెలపు. (ఆ. ప్ర.)

పెరంబూరుసమ్మెలో మార్పులేదు

పెరంబూరునందున్న అరకోణము [illegible] వర్కుషాపులలో జరుగుచున్న సమ్మెలో మార్పుకలుగలేదు. ఈ సమ్మె ఇతరప్రదేశములకు గూడ వ్యాపించినచో ప్రజలు రైల్వేవారికి ఒప్పజెప్పిన వస్తువులు [illegible] ప్రజలు [illegible] రైల్వేవారికిచ్చిన వస్తువులు చెప్పిన వేళకు గమ్యస్థానములకు చేరగలవనియు రైల్వే అధికారులు ఒక ప్రకటన గావించినారు. (ఆ. ప్ర.)

ఆర్డినెన్సు బిల్లు సెలెక్టు కమిటీ చీలిక

శాసనోల్లంఘనోద్యమమును గాంధిగారు ప్రారంభించినది మొదలుకొని దానిన ణచుటకు ఇండియా ప్రభుత్వమువారు అనేక ఆర్డినెన్సులను (అనగా ౬ నెలలకాలముమాత్రము ఉండగలందులకు శాసనసభ వారినడుగకయే వైస్రాయిగారు చేయు శాసనవిశేషములు) శాసించిరి. శాసనోల్లంఘనోద్యమమింకను ముగియనందునను, ఎప్పుడు విరమింపబడునో తెలియనందునను, ప్రభుత్వమువారికి సదరు ఆర్డినెన్సులిచ్చు విశేషాధికారములు స్థిరముగా నుండవలెనని, ఆయార్డినెన్సుల నన్నింటిని స్థిరమైన శాసన మొనర్పదలచి ప్రభుత్వమువారొక బిల్లును తయారుచేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టిరి. ఇది సెలెక్టుకమిటీవారు కోరియుండిరి. అదే ప్రకారము సెలెక్టుకమిటీలో చర్చింపబడెను. ఈ కమిటీలో ౧౪ మంది సభ్యులుండిరి. [illegible] యు ౭ గురు ప్రభుత్వమువారు నియమించిన [illegible] రనియు అందువలన కొన్ని సంఘర్షణలు జరిగి [illegible] గురు ప్రజాప్రతినిధులగు సభ్యులు కమిటీసభనుండి ఒకనాడు లేచిపోయిరనియు, ముందు వార్తలు దెల్పియుంటిమి.

ఇప్పుడు సెలెక్టుకమిటీసభ పూర్తియైనది. ప్రతిపక్షులు ఏడుగురును భిన్ననివేదికను ప్రకటించినారు. మిగిలిన ఏడుగురుసభ్యులును మరియొక నివేదికను ప్రకటించిరి.

నవంబరు ౭ వ తేదినాటి శాసనసభలో ఆర్డినెన్సుబిల్లు చర్చకువచ్చును. సెలెక్టు కమిటీనివేదిక సమర్పింపబడును, సెలెక్టుకమిటీ రహస్యములు బయటపెట్టుట సాంప్రదాయవిరుద్ధమనిగూడ యేదైన ప్రస్తావన రావచ్చును.

ఫలవ నివేదింపబడు అంశములు కొంతకుకొంతగ తెలియుచున్నవి. ఆర్డినెన్సుశాసనము ౬ నెలల వరకే యుండవలెనని కొందరు సూచించిరి. కాని దానిగడువు మూడేండ్లు వేయబడినది. ప్రభుత్వోద్యోగులను వెలివేసిన సందర్భములలో రాష్ట్రప్రభుత్వమువారుగాని, వారివల్ల అధికారము ను పొందినవారుగాని కేసుచేయవలెను. బిల్లును కమిటీవారు మార్చినప్రకారము, "అసత్యమైన వదంతిని, తానునిజమని నమ్ముటకు తగినకారణములేనిదానిని ప్రజలకుగాని యెవొండతిలోగాని భయోద్వేగములు పుట్టించిగాని ప్రచురించిగాని ప్రచారముచేసిగాని వదంతి కాధారభూతుడగువాడు ఒకయేడాది ఖైదు, జరీమానాలేక రెండువిధింపబడవచ్చును." "స్వదేశీ పరిశ్రమలనుగాని మద్యనిషేధమునుగాని ప్రోత్సహించుటకు, ౭వ క్లాజులో నేరమైన పిధమునగాక అన్యథాపరిశ్రమించువారిని ఆర్డినెన్సు శాసనము బాధింపదు" అను నర్థముగల పీఠికను ౭ వ క్లాజుకు సెలెక్టుకమిటీవారు చేరిరి.

పిల్లవాండ్రు నేరమొనర్చినపుడు పెద్దవారు తమకు సంబంధములేదనిగాని, పిల్లవానినేరము ఉద్యమమునకు సంబంధించినది కాదనిగాని రుజువుపరచుకొనుట కవకాశముండునట్లు కమిటీవారు మార్చిరి.

పికెటింగు నేరముతప్ప మిగిలినవాటికన్నిటికి జామీను పొందుటకు ... [illegible] ... ఆర్డినెన్సుచట్టముక్రింది నేరములన్నింటిని మొదటితరగతి మేజిస్ట్రేటే విచారింపవలెను.

కొన్ని నేరములకు వారెంటులేకనే అరెస్టును, జామీను విడుదలను లుప్తముసేయుటను నిబంధించుటకు రాష్ట్రప్రభుత్వముల కధికారమొసగబడినది.

ధనమును ప్రభుత్వము రద్దుపఱచుకొన్న సందర్భములలో అపీలుచేయుట కవకాశములిచ్చుచు ౧౩ వ క్లాజు మార్చబడెను. అక్రమసంఘముల కొరకు వినియోగింపబడదని న్యాయాధికారికి నమ్మజెప్పుచో ఆయా ధనము తిరిగి యిచ్చివేయబడును.

(ప్రీ. ప్రె.)

మునుస్వామి నాయుడుగారి సమర్థనము

బొబ్బిలిరాజాగారి ఖండనము

౧౯౩౨ నవంబరు ౩ వ తేదినాటి సాయంత్రము [illegible] దేశదయము [illegible] మునుస్వామి నాయుడుగారు గావించిన ప్రకటనను ఖండనముగా [illegible] ప్రత్యుత్తరమును బొబ్బిలిరాజాగారు మదరాసు శాసనసభయందు ప్రకటించిరి. దానిసారాంశములు క్రింద వివరింపబడి యున్నవి.

జస్టిసు పక్షము ప్రారంభమయినది మొదలు దానికి జమీందారులే [illegible] సహాయముచేసి యుండిరి. [illegible] యున్నందున నెల్లూరు సభలో మునుస్వామి నాయుడుగారు నాయకత్వము సంపాదించగల్గిరి. జస్టిసు పక్షమునకై ప్రచారము చేయుటకు నాయుడుగారు వారివద్ద విశేషముగ ధనము గైకొని యుండిరి. ఇందుకు కృతజ్ఞతను తెల్పుటకై జమీందారులలో [illegible] నియమింపవలెనని యున్నదని [illegible] యనంతరము నాయుడుగారే చెప్పిరి. అయినను వారు ప్రధాన మంత్రి పదవికి వచ్చిన తరువాత [illegible] మరచి జమీందారులనే వదలివేసిరి. ఇందువలన జస్టిసు పక్షమువారికి తనపై [illegible] మేర్పడినదని నాయుడుగారు తెల్పిరి. ఇదిసత్యముకాదు. నాయుడుగారు ప్రధానమంత్రిగ ప్రవర్తించినదిమొదలు జస్టిసుపక్షము సూత్రములకు ప్రతికూలముగను [illegible] అక్రమముగ పనిచేయుచున్నారను భావము ప్రజలకు కలిగినది. అదియే నిజమైన కారణము.

జస్టిసు పక్షము [illegible] పక్షములవారికి ప్రవేశమీయవలెనని నాయుడుగారు కోరియుండిరి. ఇది జస్టిసు పక్షమూలసిద్ధాంతములకు [illegible] కొందరు తలచి తమ్ము ద్వేషించిరని నాయుడుగారు చెప్పుట సరికాదు. ఏలయన, మొదటినుండియు జస్టిసు పక్షనాయకుడుగ నుండిన పానగల్లు రాజాగారును అటువంటి కోరికనే కోరియుండిరి. అప్పుడు నిప్పుడుకూడ బ్రాహ్మణులను చేర్చుకొనుటకు తగిన సమయముకాలేదని తలచువారు జస్టిసుపక్షము నందనేకు లున్నారు గనుక ఆకోరిక నెరవేర కున్నది. ఇంతకు మునుస్వామి నాయుడుగారు రాజీనామా నిచ్చుటకు ముఖ్యకారణము వారు ప్రధానమంత్రిపదవి యందుండి సహచరులవారికి సహాయము చేయవలసిన సందర్భములలోకూడ సహాయము చేయక జస్టిసుపక్షసభ్యుల ద్వేషమునకు పాత్రులైనారు.

జమీందారులు తమలాభముకొరకే రైతులకు ప్రతికూలముగా ప్రవర్తించుచున్నారు. నాయుడుగారు రైతులపక్షమున వాదించుచుండిరి ఇందువలన తాను రాజీనామా నివ్వవలసివచ్చెనని నాయుడుగారు సూచించిరి. ఇదియు సరికాదు. రైతులకును జమీందారులకును రయితులపక్షమున చేరి వారి [illegible] గోరుచున్నామనువారే వివాదములను కల్పించిరి. మధ్యస్థులమూలమున యీవివాదమును పరిష్కరించుకొనుటకు [illegible] లేదని నేను నాయుడుగారితో అనేకపర్యాయములు చెప్పియుంటిని. [illegible] రయితుల స్థితిని బాగుపరుపగోరువారు రైతులకు జమీందారులకు అనుకూలభావమును ఏర్పరుపవలెనేగాని విరోధభావము లను ఎక్కువచేయరాదు.

తంజావూరు సభలో నాయుడుగారు [illegible] చేసిన కొన్ని ముఖ్యమైన పనులనుగూర్చి [illegible] చెప్పలేను. [illegible]

పి. టి. రాజనుగారికి [illegible] నాయకత్వము [illegible] చెప్పుటచే [illegible] నాయుడుగారలిరి. రాజనుగారు నాయకత్వమును [illegible] నాయకత్వము [illegible] రాజనుగారు [illegible] కోరియుండిరి. [illegible] ప్రాప్యమే [illegible] రాజీనామా [illegible] వలన ఆయన మునుస్వామినాయుడుగారికి అనుకూలముగ [illegible] తేసిన తంజావూరిలో [illegible] రాజీనామా [illegible] రెడ్డిగారు రాజీనామా నిచ్చిరి.

జస్టిసు [illegible] మునుస్వామినాయుడుగారి పై అవిశ్వాసతీర్మానము [illegible] శాసనసభ [illegible] సభ్యులలో [illegible] అవివంతులు [illegible] అసత్యములని [illegible] నర్ ఉస్మాన్ గారు [illegible] చెప్పిరి. నాయుడుగారి [illegible] ఉస్మాన్ గారు [illegible] మినయేమియుండును

(ఆంధ్ర పత్రిక

అట్టావా ఒడంబడిక బొంబాయి ఖండనము

[illegible] స్వదేశీయ [illegible] బొంబాయి [illegible] వచ్చియుండిరి.

అట్టావా ఒడంబడిక [illegible] బ్రిటిషువారు [illegible] అధ్యక్షుడు చెప్పెను.

[illegible]

బ్రిటిషు [illegible]

[illegible] ప్రజలకో [illegible]

(ఫ్రీ. ప్రె.)

పురుషోత్తమదాసుగారి చర్యను నిరసించుట

[illegible] పురుషోత్తమదాసు [illegible] రౌండు టేబిలు [illegible] సంఘటించుటకు [illegible]

(అ. ప్రె.)

రౌండు టేబిలు సభ ఫలితము

"అంతయు సంస్థానాధిపతుల మీదనే యున్నది"

సి. పి. రామస్వామయ్యరుగారి యభిప్రాయము

[illegible] సి. పి. రామస్వామయ్యరు గారిని [illegible] బ్రిటిషు ప్రభుత్వము [illegible] రౌండు టేబిలు [illegible] బ్రిటిషు [illegible] సంస్థానాధిపతులకు [illegible] చెప్పిరి.

(అ. ప్రె.)

బరోడామంత్రులిద్దరు రాజీనామానిచ్చుట

బరోడా ప్రభుత్వము [illegible] రాజీనామా [illegible]

(అ. ప్రె.)

విన్నావా? రష్యాలో వింత ఆర్థిక దుస్థితిలో జీతము లెక్కించుట

మాస్కో, నవంబరు ౨ —

ప్రతిదేశము వారును తమ ఆదాయ వ్యయము లను సమము చేయుటకై ఉండే సాధ్యమైన తీసివే యుచుండ రష్యాలో సోవియటువారు దీనికి విరుద్ధముగా చేయుచున్నారు.

కొంతకాలమునుండి సేనలలో, నౌకలలోను పని చేయువారికి జీతములు ఎక్కువ చేయబడునను వదంతి యుండెను.

ఈరోజు ప్రజల కమిసర్ల మహాసభవారు ప్రతి సిపాయిరొక్కయు నౌకోద్యోగియొక్కయు జీత ములను యిపుడుండు వానికంటె రెండింతలు హెచ్చించుటకు తీర్మానించినారని అధికారులే ప్రకటించిరి.

ఫ్రాంసు రష్యాల మైత్రి

[illegible], నవంబరు ౨ —

రష్యాతో పోరాటము లేకుండ మైత్రితో మెలగుటకు ముఖ్యవిషయములయందు రష్యా ఫ్రాంసులకు ఒడంబడిక కుదిరెనని హేరియటుగారు ప్రకటించిరి. (హేరియటుగారు ఫ్రెంచి ప్రధానమంత్రిగారు.) ఫ్రెంచి ప్రభుత్వము ఎప్పుడును శాంతినే కోరుచున్నదనిరి. ఫ్రెంచి ఆయుధ విసర్జన విధానవిషయమున సమితి ఎవరికిని భిన్నాభిప్రాయము లేదనిరి. జర్మనీ ఉద్దేశ్యము తనకు ఉపద్రవము లేకుండ చేసికొనుటకే సైన్యమును హెచ్చించునోరు యుగుచో జర్మనీ అన్ని దేశములతోపాటు తనకును సేనలుండవలెననుట సమంజసమేయనిరి. కాని వీటికి రహస్యోద్దేశ్యము న్నచో ఫ్రెంచి ప్రభుత్వము వారెంతమాత్రము అంగీకరింపరనిరి. బ్రిటను వారి అభయము కొంత యు ప్రశంస సేయమనిరి. లోకర్నో, కెల్లాగు, బ్రియండు, ఒడంబడికలయందు తనకు సంపూర్ణ విశ్వాసము గలదనిరి. బెల్జియము ఎవరిపక్కను చేరకున్నంతవరకు దానికి భంగము రాకుండు నట్లు యత్నింప వలయునను ఒడంబడికను బ్రిటను వారు సంతకము చేయుటచేతనే ౧౯౧౪ లో జరిగిన యుద్ధమునకు బ్రిటను ప్రవేశించెను. కాబట్టి ఈ ఒడంబడికను బ్రిటను సంతకము చేసినను విశ్వసింపరాదనట తప్పు, బ్రిటను తన మాటప్రకారము చేసితీరును అనిరి.

ఒక గండము తప్పినది అలహాబాదు సఖ్యసభ

అలహాబాదు, నవంబరు: —

పది గంటలసేపు చర్చజరిగిన తరువాత అలహాబాదు సఖ్యమహాసభవారు నియమించిన ఉపసంఘమువారు పంజాబును గురించి సమ్మతిని కుదుర్చుకొనిరి. విషయములింకను వెలియలేదు. శేషటిపభలో ఇతర రాష్ట్రముల గూర్చియు సింధును గూర్చియు చర్చ జరుగును. సఖ్య సభాధ్యక్షులగు విజయ రాఘవాచారిగారు బుధవారమునాడు అలహాబాదు వదలెదరని తెలియుచున్నది.

అస్పృశ్యతా నివారణము సంస్థానముల ఔదార్యము

బరోడా సంస్థానము వారును కాశ్మీరసంస్థానము వారును తమ దేవాలయములన్నింటిలోనికిని ప్రజలతో సహా అస్పృశ్యులను ప్రవేశించవచ్చునని ప్రకటించిరి.

స్థానికవార్తలు

రోజ్నామ్చా పత్రికలో
రెడ్డివిద్యార్థి వసతిగృహమునుగురించి మౌల్వీ ఖాజా హసన్ నిజామిగారు ౧౭ వ ఆగస్టు ౧౯౩౭ తేదీన వ్రాసినవిషయము

దక్కను జమీందారులలో రెడ్డిఅను నొకపూర్వపు జాతీపేరుగాంచియున్నది. ప్రఖ్యాతిబడసిన హైదరాబాదు పట్టణ కొత్వాలుగారగు రాజా వెంకటరామరెడ్డిగారు ఈశాఖకు జెందినవారే. నాప్రియశిష్యులగు రాజాలక్ష్మారెడ్డిజామిగారును ఈకులమువారే. కొత్వాలుగారు తమశాఖకై నొకగొప్ప వసతిగృహమును నిర్మించినారు. అందు రెడ్డివిద్యార్థులు నివసించుచున్నారు. నేడు మౌల్వీరుకునుద్దీన్ దానినిజాముకురియు ప్రతాపరెడ్డిగారును మోటారుతీసుకవచ్చిరి. నేను రెడ్డివసతిగృహమును చూచుటకు వెళ్లినదయుణ కొత్వాలుగారును అచ్చటికి విచ్చేసిరి. వారు నాకు వసతిగృహమంతయు జూపిరి. గ్రంథాలయము చాలా శ్రేష్ఠమైనది. అముద్రిత గ్రంథములు ఛాయాపటములును కడుఅందముగా నున్నవి. విశేషగల అరబ్బీ, పార్సీ, ఉర్దుగ్రంథములు తగినన్నికలవు. గ్రంథములన్నియు నింపుకలవు. తొమ్మిదివేలగ్రంథములు ... గా అల్మారీలలో సర్దబడినవి వసతిగృహము అనేకగృహములసమూహము. నేను ప్రతిదానిని జాగ్రత్తగా సూక్ష్మముగా పరికించినాను. వ్యాయామశాల వంటశాల భోజనశాల పాయిఖాన స్నానపుగదులు నివాసపుగదులు అన్నియును మిక్కిలి విమర్శనతో చూచియుంటిని. నేను హైదరాబాదులో కొత్వాలుగారు మహమ్మదీయప్రభుత్వమునకు విరుద్ధముగా హైందవయువకులను సిద్ధపరచుచున్నారను విషయము బహిరంగముగా ఏమాత్రము అట్టిసూచనలు లేవని గ్రహించి సంతసించితిని. పాఠశాలల కళాశాలల వసతిగృహములు ఏయేవిధముగానుండునో అటేవిధముగ యిదియును ఉన్నది ఇందు రెడ్డిశాఖను చెందినబీదలు ధనవంతులు నివసించుచుందురు.

మరియు యితరపాఠశాలలలో విద్యనభ్యసించుచుందురు. వీరుపూర్వపుపద్ధతులపై సాధారణముగ యుందురు. నేను కొత్వాలుగారితో కొన్ని మార్పులుచేయుటకు తెలిపితిని. నవాబు సాలారుజంగ్ బహద్దూరు నవాబు లతీఫ్ యార్జంగ్ బహద్దర్ మరియుయితర మహమ్మదీయులును దీనికిసహాయము చేయుచున్నారు. నావెడకులాటనుచూచి కొత్వాలుగారు నేనేమి వెతకుచున్నానో యని యాశ్చర్యపడుచుండిరి. వ్యాయామ శాలలో మల్లయుద్ధపురసలను ముద్గరము మొదలగు యేర్పాటులుకలవు. నాఅభిప్రాయము అభిప్రాయపు పుస్తకములోకూడ వ్రాసినాను.

దక్షిణ హైదరాబాదు ఆర్యసామాజికుల విన్నపము
రాజకీయసభ్యుని ప్రత్యుత్తరము

దక్షిణహైదరాబాదు ఆర్యసమాజ పక్షమున (డిప్యుటేశన్) కొందరు ముఖ్యసభ్యులు వెళ్లి అభినందనపూర్వకముగ మనవిచేసుకొన్న పత్రమునకు, శ్రీ నవాబు మెహ్దీయార్ జంగ్ బహదుర్ ఎం. ఏ. కెంటబ్ సదరుల్మహాంసియాసియాత్ సర్కారుఆలీగా రాసందర్భమున సెలవిచ్చిన సంభాషణము యొక్క సారాంశము.

శ్రీ నవాబుసాహెబుగారు ౧౯౩౭ వ సం॥ అక్టోబరు నెల ౧౨ తేదిన ఆర్యసమాజ ప్రత్యామ్నాయ సంఘసభ్యులు పెట్టుకొన్న ఆవేదనపత్రమునకిట్లు ఉత్తరమిచ్చిరి.

(౧) మీరిట్లు వచ్చుటనుజూచి నేను మిగుల సంతసించితిని ఎందుకన్న ప్రజలయొక్క కోరకమును దాని ప్రబంధము చేయుట గవర్నమెంటునకు ముఖ్య కర్తవ్యము.

(౨) ఇచ్చట ప్రతిమతస్థుడును ప్రతిసాంప్రదాయము వాడును, అతడు ముసల్మానుడో ఆర్యుడో క్రైస్తవుడో కానిండుగాక సమానమైన హక్కు కలిగి యుండవచ్చునని నేను మీకు విశ్వాసపూర్వకముగ తెలియజేయుచున్నాను.

(౩) మాసర్కారుఆలీ రాజ్యమందు చిన్నఉద్యోగములమీదను గొప్పఉద్యోగములమీదను వివిధమతస్థులు నియమింపబడియున్నారు. ఇప్పుడిట మీరు జూచుచున్నారుగదా! నేను శియామతస్థుడను(నవాబు అక్బరుయారుజంగునుజూపి) వీరుకారియాను మతస్థులును, (అర్ మిస్త్రీంగు సాహెబును జూపి) వీరు క్రైస్తవమతస్థులునై యున్నారు ఇట్లే ఆర్యసామాజికులునుగలిసి యుండవచ్చును

(౪) శాసనమున కేమతమునుండి యుండను దానికో కమతము లేదని వారిభావము

(౫) మీరు విశేషముగ పిడ్డికుదీన్ గారువిషయమును పేచ్చరించియున్నారు. అతనిని గవర్నమెంటుకూడ యుపపడుటలేదు. అతనికి శిక్షకలుగునట్లు సర్కారునుండి అతనికి సహాయముగా నెలకివ్వబడుచుండిన ఏబదిరూపాయలిప్పుడివ్వబడుటలేదు. దీనిపైనను అతనివర్తనము బాగుపడిన మంచిదే లేనిచో నతడును వెలివేయబడవచ్చును.

(౬) సమాచారపత్రికలందు ప్రకటింపబడు వార్తలనడగించుట మాకు మిగులనసాధ్యముగానున్నది ఎందుకనగా వార్తల నరికట్టుటకే మార్గము అగపడుటలేదు. ప్రతివ్యక్తి వార్తల నందజేయుచున్నాడు. బ్రిటీషురాజ్యమందును నిటులే గలదు. ఆవార్త అసత్యమైనదియు అనుచితమైనదియునగుగాక అట్టితర న్యాయాలయముయొక్క శరణుగోవలసినదేసేలు మాకు గోలకొండపత్రిక విషయమందును ఇటువంటిసూచనలందినవున్నవి

(౭) పండిత చంద్రభాను ఆర్యసమాజీయగుటవలన వెలివేయబడలేదు. కాని బ్రిటీషుఇండియా సీ.ఐ.డీ.నుండి వీరిసంబంధము రాజ్యమునకు హానిచేయు (పొలిటికల్) రాజకీయసంఘముతో గలదని మాకు రిపోర్టుఅందినది. ఇక్కడ నట్టి యుద్రేకము కలుగకుండుటకై మేము వీరు వెలివేయబడిరని యెరుగవలెను. మాకు వీరు నాయకత్వముకలిగి పెట్టుచుండునట్లు వృత్తాంతకము దొరికెను. మాపోలీసు నుండి వీరివిషయమందుగాని ఆర్యసమాజ విషయమందుగాని యేమి వ్రాతయును జేసెయుండలేదు,

(౮) తాము జిల్లాలలో జరిగిన అల్లకల్లోలముల కొన్నిటిని చర్చించియున్నారు. అట్టిసమయమందు తాము మొదట వచ్చుటలేఅధికారులతో మనవిచేసుకొనవలెను అట్లు ప్రయత్నము చేసినను ఫలముకలుగనిపక్షమందు గవర్నమెంటు వినుటకు సంసిద్ధముగానున్నది. తీర్మానముకూడ చేయగలదు.

(౯) మాప్రచారకులందరు దోషులని నేనట్టికి చెప్పజాలను. గవర్నమెంటు సరసముగ ఆర్యసమాజమువారితో ప్రత్యేకముగ కక్షవహించవలెనను హెచ్చరిక ఏ కార్యాలయములో లేదని నేనుమీకు విశ్వాసపూర్వకముగ చెప్పుచున్నాను. ఎవడేని యధికారి అన్యాయముచేసిన అతడు జైలునందు అధికారికి దెలుపవలెను. తక్షణమే తగుప్రబంధము చేయబడగలదు చూచుడు? ఉస్మానాబాదులో నొకఅధికారియొక్క పిల్లను కనికరములేని బాధకలుగజేసిన సంగతి విచారణకురాగా నతడు శిక్షింపబడెను, గవర్నమెంటు న్యాయమునకొరకు అధికారులనుగూడ లక్ష్యపెట్టదనుట స్పష్టము.

(౧౦) ఊరేగింపు (జులూసు) విషయమందు నియమములేర్పాటు చేయు కార్యము శాసనప్రణాళికాసంఘసభ్యుడై నుఖయుసాంప్రదాయములతో సంబంధములేని అనగా హిందువును తురకయుగాని కర్నల్ సర్ రిచర్డ్ ట్రెంచుసాహెబుగారి కొప్పజెప్పబడినది. వారు నియమముల నేర్పాటుజేసియున్నారు సాధారణముగ బందోబస్తుకొరకు జరుగు ఊరేగింపు ఉత్సవాలు పూర్వవత్తే జరుగగలవుగాని నవీన ఊరేగింపు ఉత్సవాలు స్థానికఅధికారులు ఏర్పాటుగావింపబడిన నిబంధనల ప్రకారము సెలవివ్వగలరు. ఇక నట్టిసందర్భమున మసీదులముందట వాద్యములను బాజాయించుటను గూర్చినట్టి కేవల మవివేకులవలన గలుగజొచ్చు జగడమునాపుటకే యని యెరుగగలరు. ... ప్రబంధముచేయుట సర్కారువారిక ర్తవ్యము ఎందుకనగ వెలివిమాలిన వారివల్లగించుటకే ఊరేగింపు (జులూసు) జరుపుటవలన సర్కారుకు నిరోధ మెంతమాత్రము లేదు. కాని దానివలన వెలివిమాలిన వారు పోట్లాడగలుగుదురను సందేహముమాత్రము కలదు. దాని నాపుట ఆవశ్యకము గాన నట్టినియమము లేర్పరుపబడుచున్నవి.

(౧౧) సఫలవిషయమందును నియమము లేర్పాటుచేయబడినవి అనేకసార్లు విద్యాసంబంధమైన సభజరుగునని సెలవు బొంది (పొలిటికల్) రాజకీయసంబంధమైన ఉపన్యాసములను లెక్చర్లు యివ్వబడినట్లును ప్రభువును (గవర్నమెంటును) శాసనమును దూషించినట్లు తెలిసినది. కొబట్టి యికమీద వారినుండి జమానతు పుచ్చుకొనునట్లును ప్రతిజ్ఞాపత్రము వ్రాయించుకొనునట్లును ప్రబంధము చేయబడినది. అనగా విరుద్ధముగ నుపన్యసించిన జమానతు జప్తు చేసుకొనబడును.

(౧౨) కమిటీద్వారా ... కొనవలెనుటఅనావశ్యకము ఎందుకనగా మేము ... వెదుకుటలయందు గలవారముకాము. మిథ్యావార్తల ... యుండవచ్చును కమిటీనియమించుటవలన ... కొని తగు ప్రయత్నముచేసినను న్యాయము ... దాని దానికి సంబంధించిన గవర్నమెంటు ... తెప్పించవలెను. అవసరమగునోదాని నిరీక్షణము ...

(౧౩) అంతిమున నొకవిషయము ... అన్య సాంప్రదాయములనుగల హక్కులు ... తో సమానముగ ఉండవలెనని నేను మీకు విశ్వాసపూర్వకముగ ... చుచున్నాను. మీరు నెమ్మదిగనుండవచ్చును.

నేను మీతోకలసి మిగుల ... మీరుగనబరచిన విషయములందు నాతో ... చిన వానినిగూర్చి తగుప్రబంధము చేయగలను

(అసలు ఉర్దూకి అనువాదము)

ప్రత్యేకదైనిక ప్లేగునివేదిక

ఈ క్రిందయిచ్చియున్న సంఖ్యలు ప్లేగు ప్రారంభమైనదిమొదలుకొని, నగరము చదర్ఘాటు సరిహద్దుగ్రామములు పైన్యప్రదేశములు, రసిడెన్సి సర్కారుక్యాంపులు వీటిల్లో జయా తేదీల అర్హంవరకు ప్లేగుతగిలిన వారియొక్కయు ప్లేగువల్ల చచ్చినవారియొక్కయు మొత్తములను తెలియజేయును.

తేది	ప్లేగుతగిలినది	ప్లేగువలన చచ్చినది
౫_౧౧_౧౯౩౭	౧౬౩	౧౧౪
౬_౧౧_౧౯౩౭	౧౬౯	౧౨౧
౭_౧౧_౧౯౩౭	౧౭౦	౧౨౩
౮_౧౧_౧౯౩౭	౧౭౨	౧౨౪
౯_౧౧_౧౯౩౭	౧౭౬	౧౨౬
౧౦_౧౧_౧౯౩౭	౧౮౨	౧౩౧

ప్రకటన

రసిడెన్సి బజారులోనుండువారికి మ॥ ఘ॥ వ॥ నిజాముసర్కారువారి హెల్తుక్యాంపులలో యుండుటకు సలము దొరకగలదు. అనిక్యాలో, మహేంద్రాబాదులో ఇప్పటికే నిండిపోయినందున తావుకొరకు.

క్యాంపులలోకి ప్రవేశము కోరుచు మొదట అర్జీ పెట్టుకొన్నవారికి మొదట సలము దొరకును. ఇట్లు క్రమముగా నుండును అర్జీలను క్యాంపులను విచారించుఉద్యోగులకు దాఖలుచేసికొనవలెను.

ఇట్లు రసిడెన్సిబజారుల సూపరింటెండెంటుగారు తెల్పుచున్నారు.

నాందేను రైల్వేస్టేషన్

ఈస్టేషను చిన్నలైనులో ముఖ్యమైనవాటిలో నొకటి, నాందేడునుంచి వాణిజ్యస్థానము. దక్కన్ సిక్కువారి గొప్పక్షేత్రమగు గురుద్వార మీయూరిలోనున్నది. అనేకమంది ప్రయాణీకులు నలుదిశలనుండి యీయూరికివచ్చెదరు. దానిలో ఏమలభ్యిందుయును. దీర్ఘప్రయాణమువలన అలసి నాందేడుస్టేషనుచేరి యచ్చట విసుగొందెదరు, స్టేషనుసమీపములో నొకభావియున్నది కాని జొక్కులేదు. స్టేషను బిల్డింగులోపల ధాంపపట్టుకు ఫైకెడు ప్రాతకుండలుమాత్రమున్నవి, నీరులేదు. ప్లాటుఫారముపై నటిగొట్టమున్ను నావాజున్నయున్నవి, ఏమి యున్నదేనియు వీటిలో వచ్చినట్లు కనబడదు. దాహాపేక్షితుడైనవాడు పాదపీడ యోచింపవలసినది. రైల్వే కంపెనీవారి యాధీనములోనుండునప్పుడేటీని యుండియుండవచ్చును. కాని ప్రభుత్వమువారిదైనప్పుడు జనులకు సుఖము కలుగవలెను. స్టేషనులో నీయేర్పాటుగాని యుండవలెను ..టీ దొరుకున్నది, దానికొఱకు తేంకీ తొరగవలెను, నాందేడు పెద్దస్టేషను కొబట్టి రిపోర్టుమెంటుకూడ తప్పక్కరకము. రైల్వేఅధికారులు నిటిపని చిన్నదియైన తమశ్రద్ధవహ్వాలింపగోరుదుము.

యాత్రికుడు

గోలకొండ పత్రిక
అంగీరస నామసం॥ కార్తీక శు॥ ౧౪
శనివారము

దక్షిణ హైదరాబాదు ఆర్యసమాజ నియుక్తుల విన్నపము రాజకీయ సభ్యుని ప్రత్యుత్తరము

దక్షిణ హైదరాబాదు ఆర్యసమాజమువారు మ॥ ఘ॥ వ॥ నిజాముగారి ప్రభుత్వమునందు రాజకీయ సభ్యులగు నవాబు మెహ్దీయార్జంగు బహదరువారికి ఒక విజ్ఞప్తిని చేయుటకు కొందరుముఖ్య సభ్యులను నియోగించియుండిరి వారి విన్నపమునకు రాజకీయ సభ్యులుగారు ఒసగిన ప్రత్యుత్తరముయొక్క ‹సారాంశము› మాకు ఒక పత్రము చేరినది. అసలు విన్నపమును సంపూర్ణ ప్రత్యుత్తరమున్ను మాయందు బాటులో లేనందువలన మేము రాజకీయసభ్యుని ప్రత్యుత్తరమును సంపూర్ణముగా విమర్శింపజాలము. అయినను మాకు చేరిన ‹సారాంశము› లో గోచరించు విషయములు కొన్ని గమనింపదగియున్నవి

మెహ్దీ యార్జంగుగారు ఆర్యసమాజ నియుక్తులు తమకష్టములను ప్రభుత్వమునకు తెల్పుకొనుటకు వచ్చినందుకు సంతోషమును చెప్పుటప్రభుత్వముయొక్క గౌరవమును ఎంతేయు పెగియున్నది.

మెహ్దీ యార్జంగు గారి ప్రత్యుత్తర ‹సారాంశము› నందు పండిత చంద్రభాను ఆర్యసమాజమునకు చేరిన కారణముచే బహిష్కరింపబడలేదనియు, బ్రిటిషు యిండియా సి. ఐ. డి. వారు పండిత చంద్రభానుగారు రాజ్యపాలనను తారుమారుచేయు నొక సంఘముతో సంబంధము గలవారని తెల్పుటచే, బహిష్కరింపబడెనని తెలుపబడినది.

ప్రభుత్వమువారికి ఆర్యసమాజమునెడల పక్షపాతములేదని సూచించుటకు మెహ్దీ యార్జంగు గారు ఎక్కువగా ప్రయత్నించిరి. సర్కారువారి ఉద్యోగములయందు మహమ్మదీయులు క్రైస్తవులు మొదలగు వివిధ మతములవారు యుండుటయే ప్రభుత్వమువారిసమదర్శనమునకు నిదర్శనమనిరి.

అట్టిచో మసీదులముందు హిందువులుతమ యూరేగింపులను కొనిపోవునపుడు వాద్యముల నిరోధించుట ఏలయని రాజకీయ సభ్యులుగా రాశంకించి కేవలముఅవివేకులగు కొందరివలన జరుగబోవుజగడము నాపుటకని సమర్థించుట యుక్తియుక్తము గానున్నది. అయినను ఇందు కొంతచిక్కు కలదు. ఈసమస్యవలన బ్రిటిషుయిండియాలోకలిగినకొన్ని కలహములయందు ఒక హైకోర్టు జడ్జి తీర్పుచెప్పుము అట్టి విషమసమయములయందు ప్రభుత్వమువారు న్యాయమును నలుసంతైన దాటక కఠినముగా పాటింపవలెననియు, లేనిచో బెదరింపులకు ప్రభుత్వమువారు లొంగినారను వదంతి వ్యాపించి అందరును ప్రభుత్వమును బెదరించుటకు యత్నించి అరాజక పరిస్థితులను దెత్తురనియు, సూచించియుండిరి. మ॥ ఘ॥ నిజాము ప్రభుత్వమువారు, మసీదులముందట వాద్యముల చప్పుడు కూడదనుట కేవలమవివేకమని ఒప్పుకొనపక్షమునను సీదులముందరమిన్నను పబ్లిక్కువీధులయందు వాద్యములను వాయించుటకు అందరికి హక్కుఉండును ఆహక్కును అనుభవమందుంచుటకు ప్రభుత్వమువారు సహాయపడిననేగాని అవివేకము నశింపదు. రాజకీయ సభ్యులగారు ఇతరులంగీకరించు హక్కులు ఆర్య సామాజికులకును గలవని తెల్పునప్పుడు, అవసరము వచ్చినప్పుడు ఆహక్కులసత్త్వ నిరూపించుటయందు వారికిసహాయమగుటకు సంసిద్ధులని మేము నమ్మెదము.

జిల్లాలలో కొన్ని అల్లకల్లోలములు జరుగుచున్నట్లు ఆర్యసమాజ సభ్యులు నివేదించినటుల మెహ్దీయార్జంగుగారి ప్రత్యుత్తరము యొక్క ‹సారాంశము› వలన తెలియుచున్నది. ప్రత్యుత్తరము ఘనముగానున్నది. అటువంటి దుస్థితుల యందు ఆయాట జిల్లాఅధికారులకు నివేదించి న్యాయము పొందుట క్రమమైన మార్గమనుటకు సందేహములేదు. ప్రతి చిన్నతగవునందును ఉన్నతాధికారులే ప్రవేశించి న్యాయము నొసగుట అసాధ్యము. జిల్లా అధికారులవద్ద న్యాయము దొరకని పక్షమునందే పైయధికారులకు తెల్పుకొనుటవలనప్రభుత్వమునకు కార్యసౌకర్యమేర్పడును.

న్యాయమునిచ్చుటయందు మ ఘ॥ వ॥ నిజాము ప్రభుత్వమువారు సామాన్య ఘనమును సర్కారు ఉద్యోగికిని భేదముచేయరని నిదర్శనపూర్వకముగా మెహ్దీయార్జంగు నవాబుగారు తెలిపి ప్రభుత్వమువారి మహాఘనతను ప్రకటించినారు. ఇట్టి నిష్పక్షపాతము మనరాజ్యమందు శాశ్వత స్థాయియగు గాక యని మేము ప్రార్థించుచున్నాము.

పటేల్పట్వారీల పరీక్ష

‹పటేల్పట్వారీల పరీక్ష›'యను శీర్షికతో ‹ఒకబీద గ్రామోద్యోగి తెలుపుకొను చిక్కులను పరిశీలించితిమి. అతనిప్రార్థన స్థలాంతరమున ప్రకటింపబడియున్నది. సదరు గ్రామోద్యోగియే ఆ పరిస్థితులు యితర జిల్లాలలో లేవనియు తమ సిరిసిల్ల తాలూకాలో మాత్రమే విశేషముగానున్నవనియు తెల్పిరి. అట్టి ప్రత్యేకములగు చిక్కులయందు స్వయముగా శాఖయొక్క ఉన్నతాధికారికి దెల్పుకొన్నయెడల న్యాయమునుసులభముగా పొందవచ్చును. కావున సిరిసిల్ల తాలూకా గ్రామోద్యోగులు తమ ప్రత్యేకములగు యిక్కట్లను మాల్గుజారీ మోహతమము గారికి తెల్పుకొనుట మంచిదని ‹ఒకబీద గ్రామోద్యోగికి› సూచించుచున్నాము.

నిజాం రాష్ట్రాంధ్రులు: గోలకొండ పత్రిక

గోకినేపల్లి వాసులగు చావా భద్రయ్యగారు నిజాము రాష్ట్రాంధ్రులను క్రిందివిధముగా హెచ్చరించుచున్నారు.

సోదర సోదరీమణులారా!

దేశాభివృద్ధికి విద్యాభివృద్ధి ముఖ్యముగా కావలయును. అట్టి విద్యాభివృద్ధికి పత్రికయే ప్రథమ సోపానము. ఏలయన పత్రికలు చదువుటవలననే భాషాజ్ఞానము వ్యవహారజ్ఞానము కలుగుచుండును. మన నిజాంరాష్ట్రవాసులు పత్రికలన్న వెగటుగా చూచుచుండుటయే గాక పైగా చదివేవారిని కొందరు పూర్వాచారపరాయణులు పత్రికచదివిన నేమనకు యేమి బ్రతుకుదెరువుఅనియు ఇంకన్నియో అందురు. పత్రికలు చదువుటవలన దేశవిదేశ సంగతులు మన ఇంటియందే కూర్చుండి తెలుసుకొననచ్చును. నిజామాంధ్రులారా, నేడే గోల్కొండ పత్రికకు ఆర్డరు ఇచ్చివేయుడు. మన దేశములో దేశభాషాపత్రికలు అసలేలేవు ఉన్న వాటిని మనము అభిమానముతో పోషించుటయే లేదు. మన ఆదరాభిమానములు లేకయే తెనుగు నీలగిరి పత్రికలు ఆగిపోయినవి. ప్రస్తుతము మన తెనుగు రాష్ట్రములో నొక గోల్కొండపత్రికయే నడుచుచున్నది ఇన్నిలక్షల జనసంఖ్యగల యీనిజాం తెలుగు రాష్ట్రములో నొకపత్రిక యుండుట శోచనీయము. యీపత్రికయైనను మన సంపూర్ణ పోషకత్వము బడయుటలేదు. సంవత్సరాంతమందు వీ.పీ.లు వచ్చేవరకుఎందరో వాపసు చేయగా నేను చూచియున్నాను. అకారణముగా లేనిపోని వ్యవహారములు కల్పించుకొని వ్యాజ్యములకు, వకీళ్లకు, చప్రాసీలకు ఖర్చుపెట్టుచుందురుగాని ఇంత విస్తీర్ణమగు తెలుగు దేశములో తెలుగు అర్ధవారపత్రికయగు గోల్కొండ పత్రిక తెప్పించుకోకూడదా ఆశ్చర్యము! పట్టి పనికిమాలిన ఖర్చులవల్ల యేమిలాభము, పుణ్యమా? లేదు. పురుషార్థమా, లేదు. మనడబ్బు పుష్కలముగా తిన్న వకీళ్లు తెల్లవారి మనమెల్లితే నీవు ఎవరు అందురు. అకారణముగా డబ్బుఇచ్చి శాద్దినముకొన్నట్లు కావున ఓ దేశీయ సోదరులారా! అంతకలహములు మానుకొని ఒకరికొకరు అన్యోన్యమైత్రితో తగవులాడక దుర్వ్యయము చేసికొనక సం॥ నకు రు ౭ రూపాయిలు వ్యయపెట్టి గోల్కొండపత్రిక తెప్పించుకొనుడు. మనము ఆంధ్రులమై ఆంధ్రమాతయొక్క బిడ్డలమై పుట్టినదాది తెలుగే మాట్లాడువారమై అన్యభాషా పత్రికలయందు మనకు ప్రేమ యెందులకు. మన దేశము మనభాష మన గ్రంథాలయములు వృద్ధిపొందిన గదా యీ విషయము ఆలోచింపవచ్చును. తనబాగు ముందు చూచుకొనవలయునని ప్రతివాడు తలచుచునే యుండును. అదేవిధముగా తనదేశీయ పత్రికలయందు విశ్వాసప్రేమ యుండవలయును. చూడుడు మనప్రక్క నున్న బ్రిటిషు ఆంధ్రదేశ నివాసులు తన మాతృభాషా పత్రికలయందు యెట్టిఆదరము చూపుచున్నారో ఎంతపెద్ద ఉద్యోగియైన ఆంధ్రుడైనను ఆంధ్రపత్రిక తప్పక చదువుచునే యుండును. తెనుగు పత్రికలు అనాయాసముగ విషయగ్రాహ్యమగుచున్నప్పుడు వకవక అక్షరము కూడ కలుపుకొని కొందరు అన్యభాషా పత్రికలే చదువుకొనియెదరు. కావున నా సోదర సోదరీమణులారా, లెండు, నేడే మనరాష్ట్ర పత్రికయగు గోల్కొండపత్రిక తెప్పించుకొనుడు. మనము పత్రికలను చదివి పోషించిననేగాని పత్రిక చిరకాలము మనయజాలదు. లేనియెడల ద్రవ్యలోపము వలన గోల్కొండకూడ ఆగిపోవుట తటస్థించును ఏటేట చందాదారుల అభివృద్ధి కావలయును, మనము ఈపత్రిక దైనికముగా వెడలునట్లు కూడా ప్రయత్నము చేయవలయును. కాబట్టి ప్రతివాడు పుట్టిన వ్యక్తి పత్రికలు చూచిగాని జ్ఞానము కలుగదు. యీవ్యాసము ఆడంబరము కొరకు ఘనతకు వ్రాసినదికాదు. ముఖ్యముగా పత్రికాభివృద్ధి కావలయునని పట్టుదలతో వ్రాసినాడను.

పల్లెటూరి ప్రజల నివేదనము

విలేఖకులకు సూచన

ఉర్దూలో వార్తలు వ్రాసి తెనుగు పత్రికకు పంపిన తర్జుమా చేయువారెవరు? (గో॥ సం)

సూర్యాపేటవార్తలు

దసరా వుత్సవము

(ప్రత్యేకవిలేఖరి.)

ఇక్కడ దేశముఖుగారి యింటివద్ద మామూలు ప్రకారం ఆయుధపూజ మేషబలిజరిగినది తదనంతరం శ్రీవేణుగోపాలస్వామి శ్రీవిశ్వనాథ స్వామివారలకు గ్రామపురోహితులకు కలుగకుండా వూరేగింపులతో వేరువేరు బయలుదేరి శమీవృక్షముల వద్దకేగిరి. యథాప్రకారం శమీపూజ జరిగినది. స్వామివారిని సేవించుటకొరకు హరిజనులు రాగలరని గ్రామ పెద్దలు రెండుమూడు రోజుల క్రిందనే కట్టుదిట్టములు చేసిరి. తుదకు ఆదిమాంధ్రులకు తాడనములు తప్పినవికావు. వుచితముగా పనులు చేయించుకొను మరగిన వ్యక్తులకు వ్యక్తిస్వాతంత్ర్యము చాలకటువుగ నున్నది

దీపావళివుత్సవము

యథాప్రకారం జరిగినది స్థానిక గ్రంథాలయమునకు మ. రా. కోటంటి వెంకటేశ్వరరావు బి. ఏ. గారును శ్రీ॥ గవ్వా అమృతరెడ్డి న్యాయవాదిగారును గ్రంథాభిమానుల వెంటబెట్టుకొని శ్రీవేదాంత ధజనమండలి భక్తుల భజనలతో గ్రామమున అభిమానుల వద్దకేళ్లి విరాళములు రు ౫౦-౦-౦ వసూలుచేసిరి. విరాళములు యిచ్చినదాతలు వందనీయులు.

మండలాధిపతిగారికి సన్మానము

చ ౨౫ అజూరు న్ల ౧౩౪౨ ఫసలి తేది నియమించి సూర్యాపేట ప్రదేశములకు అన్ని శాఖల వుద్యోగస్తులకు టప్పా ద్వారా ఆహ్వానములంప బడెను. నాటకములో ప్రతిదినం మెంబరు యున్నికగల వారికి ప్రత్యేక ప్రత్యేకముగా ఆహ్వాన పత్రికలు యివ్వబడినవి. మహాపురి బంగళాకు ౧౫ దినముల పూర్వమునుండి జవారాత్రములు ౨౦-౩౦ మంది ఆదిమాంధ్రులు లోకల్ ఫండు పరిచారకులు బహుశ్రద్ధగా పనిచేసిరి. పనిబాటలవారుగూడా తమ విధులను నెరవేర్చిరి. అటేసలను గుడారములతో రంగురంగుల తోరణముల తోచక్కదన మయిన కాగితపు పూలకమానులతో రకరకముల పతాకములతో మార్గముల కిరువైపులనున్న ముంగిళ్ల రాళ్లనుండి మధ్యనొక వస్త్రముల మంటపమేర్పరచి అందు నానావిధములగు పలురంగుల కాగితపు పుష్పముల తోరణములతో మధ్యమధ్య పుష్పగుచ్ఛములతో వేలాడుచుండిన మంటపమధ్యమున నొకమత్స్య యంత్రమును నెలకొలిపిరి. చలువపందిళ్ల నానారకముల కుర్చీలు బల్లలువేయబడి మత్స్యయంత్రము దిగువ భాగమున మేజాబల్లలు మంచి వాటిపై పలురంగుల కాగితపు స్తంభములనుంచుటల మంచి వాటితదితర భాగములందు గ్యాసులైటుల వెలిగించి తక్కువ స్థలముల గూడా సూదిపడినను కనుపడునట్లు గ్యాసులైటులు మొదలగునవి అలంకరింపగా చుంచువారలకు కన్నులపండువుగా నుండెను. చ ౨౫ అజూరునాడు "నాబు అక్బరుల్లాఖాను బారు సాహెబుగారు ప్రత్యేక మోటారులో విచ్చేయగా వారిని ఇచ్చటి అధికారులు మేళతాళములతో యెదుర్కొని నిర్ణయ స్థలమున విడిదియుంచిరి. ఆనాడే హైదరాబాదునుండి విక్టోరియాగారి హోటలునుండి ఫలాహారములుపండ్లు పరిచారకులునహా ప్రత్యేక మోటారు తేబడిరి: బ్రాహ్మణులకొరకు తేనీరు మ. రా. డాక్టరుగారివద్ద వసతి చేయించినారు. ఆహ్వాన మంపబడినివారిలో కొందరు సర్కారుమోటారుపైనను ప్రత్యేక మోటారు పద్ధునను చ ౨౫ అజూరు తేదిన సమయమునకు విచ్చేసిరి. యీరోజే సభాసమయమునకు హైదరాబాదునుండి గానవినోదిపల్యాస్త్రీలు వచ్చిరి. సంగీత నటనలచే సభవారిని ఆనందాబ్ధి నోలలాడించి తగరీతిన తొలగబడిన బహుమతులతో రంజకదినము తమనివాసస్థలము జేరిరి జనాబు అక్బరుల్లాఖాను బారుసాహెబుగారికి సభారంగమున ఇచ్చటి తహస్సీలు పేష్కారి గారిచేత తదితరవుద్యోగస్తులచేత రెండు సన్మాన పత్రములు అందజేయబడినవి. రయ్యతు సంఘుకార్య నిర్వాహక సభ్యుడగు శ్రీ॥ ఆమదరాది వెంకటనర్సయ్యగారు రైతులకు ఇదివరకున్న కష్టములు ప్రస్తుతంవారికి సర్కారువారివల్ల యీ దేరిన కష్టములు సహాయముమున్నగునవి వుపన్యసించుచూ ఇకముందు సర్కారువల్ల కోరబడిసహాయము గురించి విపులముగా మనవిచేసిరి. యీవేడుకకు అయిన వ్యయము యీ తాలూకాలోనుండు గొప్ప గొప్ప జమీందార్లు పటేళ్లు పటువారీలు మొకాసి వుద్యోగస్తులవల్లనేచందా వసూలు అయినదనియు బీదలవుంచివసూలు కాలేదనియు వదంతులు కలవుకాని సంతోషముగా యివ్వబడిన ధనముదాతల నామములు సభారంగమున వెల్లడించిన చో ప్రజలకు ఆనందముండునని తలచిరి.

తబాదిలా

ఇచ్చటి తహసీలు దారుగారగు శ్రీ॥ శ్రీధరరావుగారికి దేవరకొండకు తబాదిలా అయినందున వారువెళ్లనున్నారు. దేవరకొండ తహస్సీలు దారుగారు మొన్న సాయంత్రము ఇచ్చట విచ్చేసినారు వారుచాలా వుదారభావులని న్యాయశీలురని ప్రజాభిమానులని యనుకొనుచున్నారు.

విశేషములు

(౧) దీపాళిపండుగ యొక్క మరుసటిరోజు శ్రీయుత మైందరుకోరు పెద్దోజీగారు (వర్తకులు) సుమారునూరు మంది బీదవాండ్రకు వస్త్రదానము జేసిరి. భోనగిరి వరసయ్యాగుప్త గారు సవర్ణహరిజన బీదవాండ్రకు వర్ణవిపక్షత లేక సుమారు రెండు వందల మందికియున్న దానము జేసిరి.

(౨) శ్రీమతి కల్యాపుంట్ల సరస్వతీబాయి పురముదుక్కి గమ్మగారు స్త్రీలయాంధ్రోన్నతి పాఠశాలకొరకు స్థానిక గృహములవద్ద విరాళముల సమకూర్చు చున్నారు.

(౩) చ ౨౫ అజూరునోజున శ్రీయుత మైందరుకోరు పెద్దోజీగారి పుత్రరత్నమగు బాలాజీరావుగారు బాలికా తెలుగుపాఠశాలలో విద్యార్థినులకు (౪౫) బాలుర పాఠశాలలోని అక్షర తరగతి విద్యార్థులకు (౧౫) మొత్తము (౬౦) రాతపలకలును. బాలబాలికల ందరకును బలపముల నొసగి తమవిద్యాభిమానమువెల్లడించి యున్నారు. వీరువయసున చిన్నవారయ్యును యిట్టి పవిత్రకార్యములయందు తరుచు యభిమానముగనబరచు చుండుటకు సంతసించుచుండు వీరికి యభివృద్ధినొసగుగాక!

గ్రంథాలయ స్థాపనము

పుల్లారెడ్డి

అయ్యా, మాగ్రామములో పోయిన విజయదశమినాడు (శ్రీలక్ష్మీ వెంకటేశ్వర భారతీగ్రంథాలయం) అనే పేరుతో స్థాపించినాము. ప్రస్తుతం నొకగృహము యిచ్చినారు. పర్యాయాత గ్రంథాలయ వసతిగృహము ఆదాయము పొంది కట్టించగలము. యిప్పటి ధర్మాత్ములు కొంతమంది నూటయనలై గ్రంథములు గ్రంథాలయమునకువుచితముగా ఇచ్చినారు.

సాముల గంగారాంగారి ఔదార్యము

[వేల్పూరు విలేఖరి.]

సాముల గంగారాంగారు (నిజామాబాదు ఖాన) మొన్నటి లక్ష్మీపూజ తెల్లవారి (బిక్షగాండ్రకు) నెయ్యబూరెలతో సహితము సరి దక్షిణ తాంబూలాదులతో సంతోషపర్చుముకు నెంతో సంతసించుచు ఆయూరం శీవృద్ధి కలుగుగాకయని సుంపాటలు పాడి దుగిలలోగూడ నిటులనే చేయుటకై నిర దట వీరిచిన్నతనములో దీదతనము.

నవాబ్ నాజర్ యార్ జంగ
సికింద్రాబాదు, మిస్టరు లక్ష్మారెడ్డి గా
తీసుకొనబడును. వివరములకు క్రింది
ప్రొప్రైటర్సు ది దక్ మోటా
లాల్ బిల్డింగు.

ప్రభువుగారి జన్మదినోత్సవము

కాశేపల్లి

౨౬ అజూరు తేదీన ఘనతవహించిన ౧ నిజాంప్రభువుగారి జన్మదినోత్సవము భారతయువజన సంఘు గూడమార్యమున జనాబు జానుమహమ్మదు సాహెబుగారి యధ్యక్షతన జరుపబడెను. శ్రీప్రభువుగారి పటమును పుష్పమాలాలంకృతముగ జేసినపిమ్మట శ్రీరామకోవముల పతాకవందనముతో కార్యక్రమము మారంభమాయెను. శ్రీయుత పర్వారాముసుందరరావుగారు శ్రీప్రభువుగారి ఉదారహృదయము. ప్రజావాత్సల్యమును గురించియు వారియెడల మనకు గలవిధులను గురించియు నుపన్యసించిరి. అధ్యక్షుని అంత్యోపన్యాసముతో కార్యక్రమము ముగింపబడెను.

జాబులు

పటేలు పట్వారీలపరీక్ష

దాని పరిణామము

(ఒక బీద గ్రామోద్యోగి)

(కరీంనగరము జిల్లా)

నాగరిక ప్రపంచమందలి యన్ని నాగరిక సంస్థలతో పాటు; పటేలుపట్వారీలకొఱకును. పరీక్ష యేర్పరుపబడి, పరిరపల్లెటూరి గ్రామోద్యోగికిని. తమవిధ్యుక్త ధర్మముల చెలియునటుల జేయుటెంతయు సమంజసము. కాని పరీక్షానిర్బంధమును బెట్టిన ప్రభుత్వము వారు, వారి (గ్రామోద్యోగుల) యోగ్యతకు జగినటుల వేతనముగూడ నధికము జేసియుండిన చాల బాగుండెడిది. ఇదియటులుండ ఏజిల్లాలో ముఖ్యముగా మా కరీంనగర్ తాలూకాయందు, పటేలు పట్వారీల పరీక్షయందుత్తీర్ణులగాని గ్రామోద్యోగులకు యిచ్చెడువేతనః నాలుగవ భాగము బరాయిందా చేసి మిగత ౧

మే యిచ్చుచుండుట...
పరీక్షలలో న...
గ్రామోద్యో...
చేసి మి...
జా...
దన...
పై...
అ...

గాక్కసారు లెగుటకు వీలులేకుండ జేయుచున్నారను చింతయు విచారకరము.

కవాయదు బందోబస్తు పూర్తియగు పయిసరి పయిమాయిషియను రెండు విషయముల నాక్షేపణ్యాగా సర్కారువారే త్వరచి. వీనికి సంబంధించిన ప్రశ్నలనొకే పత్రమందు వేయబడుటల పైన జేర్కొనిన నిబంధనలలో (వ్రాయబడి యుండె యీజిల్లాలో జరుగుపరీక్షయందు మాత్రము సరసరి పయిమాయిషు యను పేరట, ప్రత్యేకముగా ౧౦ ప్రశ్నలుగల పత్రికా పోర్టు పయిమాయిషు గిర్దావరుల పరీక్షకేర్పరుపబడు నట్టు సంజెదె పర్చా నేర్పరచుటే దీనికి తార్కాణము. దీనికితోడుగా స్న ౧౩౩౭ ఫస్లీ (యిస్ఫందారు నెల) లో జరిగిన పరీక్షానంతరము స్న ౧౩౩౯ ఫసలీ (ఫర్వర్ది నెల) లోనొక పరీక్షయు జరిగియుండెను. కాని యింతవఱకును గతసంవత్సరపు పరీక్షా ఫలితము వెలువడకుండుట (జూడ జరుగబోవు పరీక్ష గూడ దాదాపు స్న ౧౩౪౦ ఫసలీ ఫర్వర్ది నెల)లో జరుగవచ్చునని యూహింప వలసియున్నది. పరీక్షాకాలమును విళంబము జేయుట జూడ పరీక్షా ప్రయత్నముల కొరకొక సంవత్సరమును తత్ఫలిత ప్రచురణకు మఱొక సంవత్సరమును పరీక్షార్థుల కవసరమై యున్నట్లు తోచుచున్నది. కావున నన్ని జిల్లాలకంటెగాక యీజిల్లాయందు మాత్రమొక సంవత్సరము విడచి రెండవ సంవత్సరము పంతున పరీక్షలు జరుగుచుండుటెలతో దెలియుచున్నది. దీని వలన గలిగిన పరిణామ మేమన స్న ౧౩౩౭ ఫసలీనుండి ఐదువార్షిక పరీక్షలు జరుగుటకు మారుగా పై ప్రకారము మూడే పరీక్షలు జరిగియుండుటచే నెందరో పటేలు పట్వారీలు పరీక్షల యందుత్తీర్ణులుగా జాలక ఖరాయించ యుంచబడిన (పాక భాగపు) యినీములు పొందజాలకుండిరి. ఈ క్వార సర్వం శము వలన సియేసు పంచవత్సరములను కొంచెము రెండవ టీకగా మోద్యోగుల యినీములు ఖరాయించా పేరిట జమచేయబడి సర్కారి ఖజానకు జేరుచున్నదో దీనివలన వారలకెంత నష్టము వాటిల్లుచున్నదో విపులముగా వ్రాయుట నవసరము.

దేశకాల పరిస్థితుల ననుసరించి, యార్థిక స్థితి యంతకంతకు హైన్యము జెందుచున్న యీకాలమున గ్రామాధికారులవంటి వారికి యథోచిత మేమన సౌకర్యములు లేక ..సయోద్యోగులు యనికేకలిడు చున్న యీకాలమున మా తాలూకాదారుగారు తమ జిల్లాలో ముఖ్యముగా మా సిరిసిల్ల తాలూకాలో

చ్చరించువారును, తాముమాత్రము న్యాయపథాను గాములై తదితరోద్యోగుల చర్యల జూచియు జూడకుండునటు లుండువారును, తాముతమ యుద్యోగుల ననుసరించి యథేచ్ఛప్రవర్తించువారును, సమయము జిక్కినప్పుడు తమలాభములను మాత్రము జూచుకొనుచు, క్రిందియుద్యోగులను తద్విరుద్ధముగ కఠినముగా శాసించువారును, ఇటులెన్నియో రకములవారుగలరు. గాని మా (తాలూకాయొక్క) తహశీల్దారుగారు మాత్రము పై, వారివలెగాక ప్రజాహిత తత్పరత యుండె తమయమూల్య కాలమును, వినియోగపరచి ప్రజలయొక్క హక్కులను గాపాడుట యందును. వీరొనరిచ్చిన నిబంధనలు ప్రశంసా పాత్రములనుట వందిసమంతయు సందియము లేదు దీనికి శ్రీవారిచే నేర్పరుపబడిన „జమీనుకిస్తుబంది” మొదల గునియమములే తార్కాణము. పైకిస్తుబంది, పూర్వపుకిస్తుబంది నం ౨౦ కంటెగాక రైతుజనుల స్వాధీనపు హక్కులనుగా పాడుటయందును సరియగు సర్కారు కిస్తు దెలుపుట యందును, చాల నుపయోగపడినట్లై యున్నది. పాపుతీ బహిమి కోవిదావంటివి నూతన విషయముల వెలువరచుచు రైతులశాశ్వత హక్కుల బలపరచి నందులకు, శ్రీ తహశీల్దారుగారు చిర స్మరణీయులగుటయే గాక రైతుజనుల కృతజ్ఞతకు పాత్రులై రిగాని గ్రామోద్యోగుల సాదరను, పేరవనూలు చేయబడి రైతుసంఘమును పీల్చిపిప్పి (నిస్సారముగ) చేయుచున్న లంచముల మాన్పుటయందు యిట్టి నియమన ఏదేనియొక క్రొత్త పద్ధతి నేర్పాటు జేసిన బీదరైతుల కెంతయో లాభకరముగుటయే గాక దీనిమూలమున గ్రామోద్యోగుల దౌర్జన్యముగూడ కొంతవఱకు అణగిపోవచ్చును. ఐనను పై విషయములను విమర్శించు సమయమును గ్రామోద్యోగుల కఠినముగా శిక్షించుచు యితర గ్రామోద్యోగుల కౌదర్యము గలుగజేయుచున్నారు. గాని కేవలమింతమాత్రమున తృప్తిజెంది గ్రామోద్యోగుల కఠినముగా శిక్షించుటచే వారికి క్యాయులుగా తోపబడుట దప్పసాదరమాన్ప బడునను కొనుట యసంభవము వీలవ నీసాదర పద్ధతి సనాతనమైన దగుటయేగాక సర్కారియుద్యోగులకు ఆవగా గ్రామోద్యోగులు ముకలుకొని (మా తహశీల్దారు వంటి కొందరు సుహృదయులు దప్ప) ప్రభుత్వోద్యోగుల కెఱుకను సాదరతో సంబంధమున్నదనుట జగద్విదితము. వారివారి వేతన గౌరవముల ననుసరించి సాదరమండి భాగము బంచి యివ్వగల బాధ్యత పటేలు పట్వారీల తలపై పూర్వము నుండియే పెట్టబడినది. కావుననే గ్రామోద్యోగులు తమ వ్యయమునకు దగినటులనో లేక దాదాపు కొంచెము హెచ్చుతప్పుగనో విధిలేక బీదరైతుల బీడించి మోసగించి సాదరను వసూలుజేయుచున్నారు. వీరికి సాదరవసూలుజేయుట యాగు తమ లాభమునుబట్టి స్వేచ్ఛయుండినను పై యుద్యోగుల బాధవలనమరింత పో, త్సాహము గలుగుచున్నది. రైతులయొద్ద సాదరవసూలు జేయుటకు వీరికవ్వు శేక దాము న్నగు మాయిూలై కారణమయ్యెను, కష్టాకష్టముగా నాకశిరణముగా యిలన విధియున్నాము గావున దయామయులును. ప్రజాహిత తత్పరులునగు శ్రీతహశీల్దారు సిరిసిల్లగారు బీద రైతుల నాదరింప బద్ధకంకణులై సాదరప.. నిర్మూలమొనర్చెగునాతిన పద్ధ.. గని పెట్టినో గులేని కగ్న కుల కృతజ్ఞతకు పాత్రులగుదురుగాక యని సవినయముగా విన్నవించుచు దయామయులగు ప్రభుత్వమువారికి పై విషయముల గూర్చి నివేదించు చున్నాము.

ఇట్లు

రైతుజన శ్రేయోభిలాషి

కాలమాన నివేదిక

౧౩౪౦ ఫసలీ ఆజూరు నెల ౧౭ వ తేదితో అంత్యమగు వారము నకు

ముఖ్యవిషయములు

శీతోష్ణస్థితి

వర్షముతక్కువగానుండి మధ్యస్థముగ కంతయు సరాసరి

పైరులు

...బాదులలో చెఱకు ...
...లయందు ...
మంచుకోత జరుగుచున్నది.

యీమధ్య వర్షములు కురిసినందున ...చున్నది. గుల్బర్గా బీదర్లలో ఎదు ఎలుకలవలనను, గుల్బర్గా ...కొన్నిచోట్ల విపరీతపు వర్షము ... నష్టములు కలిగినటుల తెలుపుచు

న్నారు. ఆబీకి పైరు కట్టుచున్నారు. నిజామాబాదు ఆదిలాబాదులలో కొలదిచోట్ల దానికోత ప్రారంభింపబడినది. నిజామాబాదులో కొలదిచోట్లలో తక్కువవర్షముచేతనో ఎక్కువవర్షముచేతనో తెగులుచేతనో ఆబీకి నష్టము కలుగుచున్నది. కరీంనగరుయొక్క కొన్ని స్థలములయందు తెగుళ్ళవలన నష్టము సంభవించినది. రాబీవిత్తుట యింకను సాగుచున్నది. కరీంనగరుయొక్క భాగములలో వర్షము కురిసి కొంత అడ్డమేర్పడినది. కొన్నిచోట్ల పైరుమొలకెత్తుచున్నది.

వ్యవసాయ సామగ్రి

నీరును పసులమేతయు దొరకుచున్నవి. ఔరంగాబాదు, పర్భని, గుల్బర్గా, ఉస్మానాబాదు మెదకు, మహబూబునగరు, నల్గొండ వరంగల్లు ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాలలో పశువుల రోగము బలముగా నున్నది.

ధాన్యముల ధరలు

చిల్లర అంగళ్ళలో మొత్తముమీద సరాసరి బట్టిచూచిన ధరలీ క్రిందివిధమున నుండినవి.

గోధుమలు	హాలీరూపాయకు	౮ ౧/౪	శేర్లు
బియ్యము	,,	౭ ౩/౪	,,
జొన్నలు	,,	౧౫	,,

అదే పోయినవారములో యీక్రింది విధమున నుండెను.

గోధుమలు	౧ హాలీరూపాయకు	౮ ౧/౪	శేర్లు
బియ్యము	,,	౭	,,
జొన్నలు	,,	౧౪ ౩/౪	,,

పోయినసంవత్సరము నిదేకాలమందు యీక్రింది విధమున నుండెను.

గోధుమలు	౧ హాలీ రూపాయకు	౭	శేర్లు
బియ్యము	,,	౬ ౧/౨	,,
జొన్నలు	,,	౨౦ ౧/౪	,,

సంపూర్ణ డెమొక్రాటికుపక్ష జయము

అమెరికా ఎన్నికలు

ఈసారి ఎన్నికలు చాలా చురుకుగా జరిగినవి. మునుపటిసారి కంటె చాలా ఎక్కువమంది ఓటు లిచ్చు అధికారము గలవారు తమ ఓట్లను యిచ్చిరి. అందువల్ల ఓట్లుగ్రహించు చోట్లలో అనేకస్థలములలో సమ్మర్ధ మెక్కువయ్యెను. కొన్ని చోట్ల అధికారులు ఓట్లు గ్రహించుటను కొంతకాలము ఆపువల్సికూడ ఏర్పడెను. మొత్తము మీద ఎచ్చటను దౌర్జన్యములు జరుగలేదు. మెక్సికో గవర్నరు మాత్రము నాలుగు కౌంటీలలో అధికారమును సేనోద్యోగులకు వదలవలసి వచ్చెను. న్యూయార్కులోను ఫిలడెల్ఫియాలోను వోట్లను గ్రహించుటలో కొంతమోసము జరిగినదని కొందరు అరెస్టు చేయబడిరి. అంతమాత్రమే.

మొదటినుంచి అమెరికాలో అచ్చటచ్చట జరుగుపందెములు సూచించుచుండినట్లున, మొదటినుండి అందరును అనుకొన్నట్లును, రూజవెల్టుగారికే ఎక్కువవోట్లు వచ్చెను. ఇంతకుముందు ప్రెసిడెంటుగనున్న హూవరుగారికి ౧౯ ఓట్లు వచ్చెను. రూజ్వెల్టు గారికి ౪౭౨ ఓట్లు వచ్చెను.

ఇట్లు తమకు జయము కల్గినందుకు సంతోషము దెల్పుచు రూజ్వెల్టుగారు న్యూయార్కులో తమయింటిలో ఒకగొప్ప విందుచేసిరి. రూజ్వెల్టుగారి భార్యయే వడ్డించెను. పత్రికా విలేఖరులును డెమొక్రాటికు పక్షసభ్యులును కార్యదర్శులును విందునకు వచ్చిరి. తరువాత అందరును బాల్రూమూరు హాలునకు పోయిరి. అచ్చటకు జాక్ డిమ్సె అనునతడు అద్భుతమైన అందముగల ఒక మోహనాంగితోను అలెగ్జాండరుస్మిత్తుతోను వచ్చెను. అలెగ్జాండరు స్మిత్తుపోయిన అధ్యక్షుని యెన్నికలందు డెమొక్రాటికు పక్షము తరపున అధ్యక్షపదవికి యత్నించియుండెను. సుప్రసిద్ధుడైన బాలరు అను ప్రేమ దొరకూడ వచ్చి రూజ్వెల్టుగారిచేతిని ఒత్తెను. రూజ్వెల్టు „ఓ అది బాగాలేదు.,, అనెను.

హూవరుగారు కూడ రూజ్వెల్టుగారి విజయమునకు తమ సంతోషము దెల్పుచు తమ ప్రతికక్షికే టెలిగ్రాము పంపినారు.

రూజ్వెల్టు గారిని ఎన్నుకొనినందు వలన గొప్పమార్పులేమియు కలుగబోవు అని యూహింపబడుచున్నది. అమెరికా ప్రభుత్వమువారు వసూలుచేయవలసిన ఋణ సంకములు తగ్గవు. అమెరికా తన బాకీలను వదలుకొనుటకు రూజ్వెల్టుగారు సమ్మతించరు. అయుధ విసర్జనమందును, యుద్ధవిసర్జనమందును, ప్రపంచార్థిక పునరుద్ధారణమునందును కొంతవరకు మాత్రము అమెరికా జాతిసమితితో కలిసి పనిచేయుటకు రూజ్వెల్టుగారు యత్నించెదరు. ఇట్లు మొత్తముమీద హూవరుగారి వైఖరినే రూజ్వెల్టుగారును అవలంబించెదరు. అయితే నిరుద్యోగులకు స్థిరముల ప్రభుత్వమువారు సహాయము నొసగునట్లు చేసెదరు.

వాష్నింగ్టనుని ఎన్నికలందుండె డెమొక్రాటికు పక్షమువారు గెలిచినట్లే అమెరికా శాసనసభయగు కాంగ్రెసుయొక్క రెండుభాగములలో కూడా డెమొక్రాటికువారే గెలిచినారు. ఇప్పటి కాంగ్రెసులో ౨౭౧ మంది డెమొక్రాటికు సభ్యులుందురు. ౭౮ మంది రిపబ్లికను పక్షమునకు జెందినవారు. మిగిలిన ౧౧౬ మంది విషయము సందిగ్ధము. సెనేటులో ౫౬ మంది డెమొక్రాటులు 3౫ మంది రిపబ్లికనులు. ఒక్కరు ఫారము లేబరు పక్షమువారు ఇంక అయిదుగురి విషయము సందిగ్ధము. ౧౯33 మార్చి నుంచి హూవరుగారు హాయిగా సాంతిపని చేసికొందురు.

గాంధిని విడుదల జేసెదరు

౧౯33 ఫిబ్రవరి ౧౬ వ తేదినాడు

సతారాలో షువారులో సుప్రసిద్ధ దివ్యజ్ఞుడగు కే. యస్. దాత్రేగారిట్లు ప్రకటించిరి.

౧౯3౨ అక్టోబరు ౭ వ తేదీన జరిగిన విషయములను గూర్చి నేనంతకుపూర్వమే చేసియున్న భావి సూచనలను ప్రజలందరు చదివియే యుందురు.

ఈనవంబరు నెల ౧౫ వ తేదీ మొదలు ౨౧ వ తేదీలోగా జరుగగల విషయముల నీక్రింద వివరించుచున్నాను.

౧. దొరతనమునకును బ్రిటిషు ప్రజలకును తీవ్రతమగు నభిప్రాయభేదము కలుగును. అందువలన పార్లమెంటు సభ రద్దుచేయబడును.

౨. ౧౯3౨ డిశంబరు ౧౦ వ తేదీ ప్రాంతమున మరల పార్లమెంటు ఎన్నికలు జరుగును.

3. లేబరు పార్టీవారు మరల అధికారమునకు వచ్చెదరు. వారు ౧౯33 జనవరి ౧౫ వ తేదీని క్రొత్త ప్రభుత్వము ప్రారంభించెదరు.

పార్లమెంటులో లేబరు పార్టీవారి సంఖ్య అత్యధికముగా నుండును.

౪. రౌండుటేబిలు సభ యీ నవంబరునెల ౧౫వ తేదీని జరుగునని దొరతనమువారు ప్రకటించిరి గాని అది అట్టులజరుగదు. ఆసభ ౧౯33 మార్చినెల ౧౧కు అవల జరుగునేగాని యీలోగా జరుగదు.

౫. ఎట్టిషరతులను కోరకుండ గాంధిమహాత్ముని ౧౯33 ఫిబ్రవరినెల ౧౬వ తేదీని విడుదల చేసెదరు.

తక్కిన రాజకీయఖైదీలనందరిని ౧౯33 మార్చి ౨౪వ తేదీని విడుదలచేసెదరు.

అని కె. ఎస్. ధాత్రేగారు వ్రాసిరి.

(హిందు)

దిసెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన	౧,౬౮,౦౦,౨౦౦
రిజర్వు,	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకెగ్గు మొత్తపుప్రిమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కష్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **దిసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

కొసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు దక్కన్)

దిస్టార్ ఆఫ్ ఇండియా

ఐ అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

ప్రస్తుతపు అవసరములను గురించి ప్రసిద్ధియముగల ఆక్చువెరి మ. రా. రా. శ్రీ. కె. బి. మాధవ. ఎం. ఎ. ఎ. ఐ. ఎ. గారు రొసంగిన అభిప్రాయము.

"బాహుళ్యముగు కర్షక సముదాయములకును మధ్య తరగతి జనులకును ఇన్షూరెన్సుఆఫీసుల సహాయము గలుగనటువంటి ఇతరప్రజలకు మితవ్యయము ఇన్ష్యూరెన్సును గురించియు మరణము మొదలగు అవాంతర రక్షణపద్ధతులను గురించియు బోధపఱచవలసిన తరుణము ఆసన్నమైయున్నది. కావున, డాక్టరు పరీక్షలేక శాస్త్రీయమగు స్వల్పవ్యయ పద్ధతులతో విరివియగు ఇండస్ట్రియల్ ఇన్షూరెన్సుస్కీములను ఆచరణలోనికి తేవలసిన అవసరమున్నది"

స్టార్ పాలసీయే యీ అవుసరములను పూర్తిజేయుచున్నది

ప్రస్తుతము అశాస్త్రీయముగా పనిచేయు చౌకవారు ఇన్షూరెన్సు కంపెనీలు అసంఖ్యాకములుగా బయలుదేరి ప్రజలను మోసముచేయుచున్నవి. గణితశాస్త్రవేత్తల (ఆక్చువెరి) యొక్క సహాయానుమతులు లేని యాకంపెనీల బారినుండి తప్పించుకొనుటకుగూడ, ప్రజలకు అవుసరమైయున్నది.

గవర్న మెంటు సెక్యూరిటీలు 1,00,000, సంవత్సర ఆదాయము 1,50,000

ఎజన్సీ షరతులు మిగుల లాభదాయకములు

వివరములకు. **చీఫ్ సెక్రిటరి హనుమకొండ** వారి ఆఫీసుకు వ్రాయుడు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

కల్దారు సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	3½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కర్రెంటుఎక్కౌంట్లు (జనవరినుండి జూన్ వఱకు)	1½%
కల్దారు కర్రెంటు ఎక్కౌంట్లు (జూలైనుండి డిసెంబరువఱకు)	%

ఎక్కౌంట్లు ఒక్కరి పేరనే హాలీలోను కల్దారులోను తెరువవచ్చును.

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడును

రేట్ల వివరములు. బ్యాంకునందు తెలుసుకొనవచ్చును.

బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి యస్. శాస్త్రి ఎం. ఏ. సర్టి. ఎ. ఐ. బి. సెక్రటరి } ఎస్. ఎమ్. విజయం ఏజంటు

అన్నిరకములయంత్రసామగ్రులు

బెల్టులు, చమురులు, మోటార్లు, యినుపసామాను, గొట్టముల బందులు, మొదలగునవియు మరియు పాతయంత్రములు

నూనె యంత్రము, జిన్నింగు యంత్రము, ముద్రణయంత్రము, మంచుగడ్డచేయు యంత్రము, యింజినులు, బాయిలర్లు, మొదలగునవి.

నూధరల జాబీతాను అడుగుడు:—

ఇండస్ట్రియల్ ఇంజనీరింగుకో,
పైధూని. ట్రాంజంక్షన్ బొంబై నం. ౩

The Industrial Engineering co,
pydhowni, Tram Junction Bombay No.3

ధనకీలాల్ నారాయణ్‌జీ అత్తరు వ్యాపారము

మున్షీ కమాన్ హైదరాబాదు

మావద్ద అన్ని విధములైన స్వదేశీ విదేశీ అత్తరులు తైలము అగరుబత్తీలు కుంకుమపువ్వు చాపసబ్బులు జర్దా మొదలగునవి అమ్మబడును

ఖుబూలియతులు

అనుకూలమగుషరతులు

క్రొత్తపద్ధతులు, మొదలగు నిబంధనలచే తయారు చేసియున్నాము. ప్రతులు మిగులుటలేదు. ఆలస్యముచేసి దొరకనేరవు. ధరలు తగ్గించియున్నాము. ౧౦౦ కి రు ౨ లు మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు.

రాజమార్గము

• ఆరోగ్యభాగ్యఐశ్వర్యములకు •

ఆతంకనిగ్రహా మాత్రలు

దేహము, ఇనుమువలె దృఢముజేసి రక్తమును వర్ధింపజేయును. అజీర్ణమును హరించును. నాయువుల దౌర్బల్యమును మేహవ్యాధిని తరింపజేయును.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦ ఇతర విశేషములకుగాను మాచే ఉచితముగనే పంపబడును.

కామశాస్త్రము

కొఱకు నేడే జాబువ్రాయుడు.

చిరునామా:—

ఆతంకనిగ్రహఫార్మసి,
26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణాభవను హొటలు

అబిడ్‌బిల్డింగు హైదరాబాదు

ఇచ్చట మంచిభోజనము సకాలమునను లభించును. ఇష్టమైన ఫలహారములు దొరకును. ప్రయాణీకులకు సౌకర్యములుగలవు. స్టేషనరీ సామానులు మొదలైనవి ఈహొటలు లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రయిటర్

Sree Krishna Bhavan Hotel,

STAMP

Printer and publisher by G. Rama krishna Reddy at the Golconda power Press, Hyderabad and K. Balakrishna Reddy,